
ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY

5


జయశంకర్ భూపాలపల్లి

మంగళవారం 7 జనవరి 2025



వేద విశ్వవిద్యాలయం.. ఎక్కడో.. ఎప్పుడో..?

వరంగల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : ఆధ్యాత్మికతను పెంచడంతో పాటు భావితరాలకు వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులను అందించేలా ప్రభుత్వం వేద యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు అనువైన ప్రాంతం కోసం పండితులు, పీఠాధిపతుల సలహాలను స్వీకరించాలని దేవాదాయశాఖను ప్రభుత్వం ఆదేశించినట్టుగా సమాచారం. దీంతో ఏ పుణ్యక్షేత్రం పరిధిలో వేదిక్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలనే దానిపై దేవాదాయశాఖ కసరత్తు చేస్తోంది. రాష్ట్ర విభజనలో శ్రీవేంకటేశ్వర వేద యూనివర్సిటీ ఏపీ పరిధిలోకి వెళ్లడంతో రాష్ట్రంలో మరో వర్సిటీ కోసం గత ప్రభుత్వం కాళేశ్వరంలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, అడుగులు ముందుకు పడలేదు. తాజాగా కాంగ్రెస్ సర్కారు రాష్ట్రంలో వేద యూనివర్సిటీ ఏర్పాటుకు కసరత్తు చేస్తుండటంతో ఎక్కడ నిర్మిస్తారో ఎప్పుడు నిర్మిస్తారో అనేది ఆసకిగా మారింది. ఈ విశ్వవిద్యాలయం ద్వారా జననం, మరణం, తాళపత్ర గ్రంథాల లిపిపై పరిశోధనలు చేయడంతో పాటు వేద విజ్ఞానాన్ని నూతన మార్గంలో మానవాళికి అందించడానికి ప్రభుత్వం వేద యూనివర్సిటీ ఏర్పాటుపై ఫోకస్ చేస్తుందనే టాక్ ఉంది.



వేదిక్ వర్సిటీకి కసరత్తు..

రాష్ట్రంలో వేద యూనివర్సిటీ ఏర్పాటుకు 2019 మే 19వ తేదీన అప్పటి సీఎం కేసీఆర్ ప్రకటన చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అవుతున్న క్రమంలో కుటుంబ సమేతంగా కాళేశ్వరాలయాన్ని సందర్శించిన కేసీఆర్ కాళేశ్వర అభివృద్ధికి రూ.100కోట్ల నిధులతో పాటు వంద ఎకరాల భూవిస్తరణ చేస్తామని హామీ ఇచ్చారు. ఇందులోనే వేద కళాశాల, పాఠశాల ఏర్పాటు చేస్తామని, అలాగే గోదావరి తీరాన పుణ్యస్నానాలు చేసి వేద విద్యను అభ్యసించటంతో పాటు పచ్చని తెలంగాణ కోసం నిత్యం యజ్ఞాలు చేసేలా యాగశాల, గోశాలలను ఏర్పాటు చేసి, వెయ్యికి పైగా గోవులను పెంచుతామని ప్రకటన చేశారు. అదే ఏడాది జూన్ 21న కాళేశ్వరం ప్రాజెక్టును ప్రారంభించిన కేసీఆర్, కాళేశ్వరంపై తన హామీలను మరిచిపోయారనే విమర్శలున్నాయి. ఏటా బడ్జెట్‌లో కాళేశ్వరంలో వేదవర్సిటీ కోసం నిధులు కేటాయిస్తారని ఎదురుచూడటమే మిగిలింది. 2019 మే 19 తరువాత నాలుగు బడ్జెట్లు ప్రవేశపెట్టినా వేద వర్సిటీ హామీగానే మిగిలిపోయింది. అయితే తెలంగాణలో ఆధ్యాత్మికతను పెంచి, భవిష్యత్ తరాలకు వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులను అందించటంతో పాటు హిందూ సంప్రదాయలను, సంస్కృతిని

మిగతా 7వ పేజీలో...

- కాళేశ్వరంలో ఏర్పాటుకు 2019 మే 19న అప్పటి సీఎం కేసీఆర్ హామీ
- వేద కళాశాల, యజ్ఞశాల, గోశాల ఏర్పాటుపై దాటవేసిన గత ప్రభుత్వం
- తాజాగా వేదిక్ వర్సిటీ ఏర్పాటుకు అనువైన ప్రాంతం కోసం అన్వేషణ
- భద్రకాళి, కాళేశ్వరంతో పాటు రాష్ట్రంలోని పలు పుణ్య క్షేత్రాల పరిశీలన
- ఆలయాలకు అనుబంధంగా వేద పాఠశాలలు, కాలేజీలు ఏర్పాటుకు అవకాశం
- పురాణాలు, వేదాలు, ఉపనిషత్తులను భావితరాలకు అందించేలా ప్రణాళిక

దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించేలా కసరత్తు..

ఏపీలో టీటీడీ నిధులతో వేద విశ్వవిద్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. తెలంగాణలో ఆ స్థాయిలో ఆదాయం వచ్చే పుణ్యక్షేత్రాలు లేకపోవటంతో దేవాదాయశాఖ ఆధ్వర్యంలోనే వేద వర్సిటీని నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టుగా సమాచారం. ఈ వర్సిటీలో డిప్లొమా, డిగ్రీ, పీజీ కోర్సులను కూడా ప్రవేశపెట్టనున్నారు. డిగ్రీ, పీజీ స్థాయిలో రుగ్వేదం, యజుర్వేదం, శుక్ల యజుర్వేదం, అధర్వణ వేదం, సామవేదం తదితర విభాగాల్లో విద్యను అందించేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్టు సమాచారం. అలాగే ఇదే విభాగాల్లో డిప్లొమా కోర్సులను అందించాలని, అవసరమైన చోట్ల భవిష్యత్తులో అనుబంధ కాలేజీలు, పాఠశాలలను కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. అలాగే ఈ వర్సిటీలో ప్రధానంగా పౌరహిత్యం, వేద అధ్యయనంతో పాటు ఆధునిక సమాజానికి అవసరమైన రహస్యాలపై పరిశోధనలు జరిపించాలని భావిస్తోంది. ప్రధానంగా మానవ జన్మ, మృత్యు రహస్యాలు, మానవ శరీరాన్ని నడిపించే శక్తి, తాళపత్ర గ్రంథాల్లో ఉండే లిపితో పాటు ఇతర వైదిక అంశాలు ప్రపంచానికి తెలిసేలా వర్సిటీ పరిశోధనలు చేయనుంది. అలాగే భావితరాలకు వేదాలు, పురాణాలు, ఉపనిషత్తుల గురించి తెలియజేసే లక్ష్యంగా వేద విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయనున్నారు. వేద విశ్వవిద్యాలయం పూర్తి అయినా తరువాత వివిధ పుణ్యక్షేత్రాల పరిధిలో స్థల అనుకూలతను బట్టి వేద పాఠశాలలను ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్‌కు దీటుగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం

20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇవ్వడమే లక్ష్యం

- జనవరి 26 నుంచి రైతు భరోసా
- భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి రూ.12 వేలు
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- ఆర్టీసీని దండుగ కాకుండా పండుగ చేశాం
- ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన మంత్రులు, ఎమ్మెల్యేలు

7



ఎలక్ట్రికల్ బస్సులను ప్రారంభిస్తున్న మంత్రులు

ప్రజాపాలనలోనే గ్రామీణాభివృద్ధి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

టేకుమట్ల, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అందిస్తున్న ప్రజాపాలనలోనే గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలో ఆయన సోమవారం పర్యటించారు. రాఘవరెడ్డిపేట, ఆరెపల్లి, వెల్లంపల్లి, ఎంపేడు, వెలిశాల గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మరిన్ని పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన రైతు భరోసా సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులను చెల్లిస్తూ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఆరు గ్యారెంటీల అమలుకు కట్టుబడి ఉన్నామని, ముఖ్యమంత్రి రేవత్‌రెడ్డి నేతృత్వంలో అర్హులందరికీ అన్ని పథకాలు అందుతాయని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. రాష్ట్రంలో పదేళ్లపాటు ఆర్థిక విధ్వంసం చేసిన బీఆర్ఎస్ తన మనుగడను కాపాడుకోవడానికే నిరసనల పేరుతో రోడ్డెక్కుతోందని విమర్శించారు. ఆ పార్టీని ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, కత్తి సంపత్, సదానందం, రవీందర్, కొమురయ్య, గట్టయ్య, మహేందర్, సరోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



టేకుమట్ల మండలం వెల్లంపల్లి- ఎంపేడు రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

రోడ్డు మరమ్మతులు ప్రారరంభం

రేగొండ (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ధమ్మన్నపేట గ్రామంలో రోడ్డు మరమ్మతు పనులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. డీఎంఎఫ్‌టీ నిధులు రూ.50లక్షలు మంజూరు కాగా ధమ్మన్నపేట గ్రామం నుంచి చలివాగు వరకు గ్రావెల్ రోడ్డును మరమ్మతు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ విజ్ఞన్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సన్న, మాజీ ఎంపీటీసీ అయిలి శ్రీధర్, నాయకుల పున్నం రవి, వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

రేగొండ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): రైతులను ఆదుకుంటామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన కాంగ్రెస్, వాటిని విస్మరించి దగా చేస్తోందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి విమర్శించారు. రైతుభరోసా పథకంలో రైతులకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం నిరసనకు దిగారు. పరకాల-భూపాలపల్లి ప్రధాన రహదారిపై మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి సహా ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు బైఠాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా రూ.15వేలు ఇస్తామని ఎన్నికల సమయంలో ప్రకటనలు చేసిన కాంగ్రెస్, రూ.12 వేలకే పరిమితం చేయడం దారుణమని దుయ్యబట్టారు. రైతు రుణమాఫీ పేరుతో అసంపూర్తిగా మాఫీ చేశారని, రైతుభరోసా పథకంలోనూ అదే తీరును ప్రదర్శించారని విమర్శించారు. కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రోజుకో మాట మారుస్తూ కాలం వెళ్లదీస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాట్లు వేసే సమయం వచ్చినా ఇప్పటి వరకు డీబీఎం-38 ద్వారా నీటిని విడుదల చేయడం లేదని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో రేగొండ, గోరికొత్తపల్లి బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు అంకం రాజేందర్, ఎం.డి.హమీద్, నాయకులు హింగే మహేందర్, భిక్షపతి, ప్రశాంత్, కర్ణాకర్‌రెడ్డి, సుమన్‌రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని నిద్ర పోనివ్వం : నాగజ్యోతి

ములుగు కలెక్టరేట్ (ఆంధ్రజ్యోతి): రైతు భరోసా రూ.15వేలు ఇచ్చేవరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిద్ర పోనివ్వబోమని, రైతులను మోసం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. రైతుభరోసా పథకంపై కాంగ్రెస్ తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు ములుగులోని జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఏరియా ఆస్పత్రి ఎదుట బైఠాయించి రాస్తారోకో చేశారు. ఈసందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మాయమాటలు చెప్పిందని, రాహుల్‌గాంధీతోనే ప్రకటించిన రైతుభరోసాకు విలువ లేకుండా చేస్తోందని విమర్శించారు. రైతుభరోసాపై మాట తప్పిన సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని ఆమె డిమాం డ్ చేశారు. తెలంగాణ సాధించిన కేసీఆర్ రైతుబంధు పథకం కింద లక్షకోట్లను రైతుల ఖాతాల్లో జమచేశారని ఆమె గుర్తుచేశారు. రైతులకు రూ.15వేలు అందించనట్లయితే నిరంతరం ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామ సహాయం శ్రీనివాసరెడ్డి, మల్క రమేష్, వేముల పల్లి భిక్షపతి, రమేష్‌రెడ్డి, ఎట్టి జగదీశ్, గొర్రె సమ్మయ్య, దుర్గం రమణయ్య, సునీల్, తుమ్మ మల్లారెడ్డి, ఇరుప విజయ తదితరులు పాల్గొన్నారు.



రేగొండలో ప్రధాన రహదారిపై రాస్తారోకో చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



కోటగుళ్లలో శిల్పాలను పరిశీలిస్తున్న పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్

స్మిత సబర్వాల్ విస్తృత పర్యటన

- పర్యాటక ప్రాంతాలను సందర్శించిన రాష్ట్ర టూరిజం శాఖ సెక్రటరీ
- రామప్పలో అభివృద్ధి పనుల పరిశీలన • బ్లాక్‌బెర్రీ దీవి సందర్శన
- కోటగుళ్లలో మరమ్మతులపై అధికారులకు సూచనలు

7

సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి

జిల్లా సీనియర్ సివిల్ జడ్జి జయరాంరెడ్డి

భూపాలపల్లి కలెక్టరేట్, జనవరి6 (ఆంధ్రజ్యోతి): సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి జయరాంరెడ్డి అన్నారు. భూపాలపల్లి పట్టణంలో న్యాయ సేవాధికార సంస్థ, డీఆర్డీఏ ఆధ్వర్యంలో పేదరిక నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి జయరాంరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత, ఆర్థిక క్రమశిక్షణ పేదరికాన్ని పోగొడుతుందన్నారు. డీఆర్డీఏ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ప్రియాంక, డీఆర్డీఏ అడిషన్ పీడీ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సీనియర్ సివిల్ జడ్జి జయరాంరెడ్డి

రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్

ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాశ్‌రెడ్డి

భూపాలపల్లిటౌన్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): రైతులకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఈ నెల 26 నుంచి రైతుభరోసా పథకాన్ని అమలు చేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ భూపాలపల్లిలో సోమవారం సంబరాలు చేసుకున్నారు. అంబేద్కర్ చౌరస్తాలో బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ రైతుభరోసా పథకాన్ని అమలు చేస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, దానిని నెరవేర్చి మాటను నిలబెట్టుకుందని అన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన ఏకకాలంలో రైతులకు రుణమాఫీ, ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్, రైతు భరోసా రూ.12వేలు, భూమి లేని వారికి రూ.12వేలు ఇస్తామని చెప్పిందన్నారు. ఈ హామీని నెరవేరుస్తూ రైతు కళ్లలో ఆనందాన్ని నింపుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 7లక్షల కోట్ల అప్పులు చేసి ప్రస్తుత ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నప్పటికీ వాటిని ఎదుర్కొంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, నాయకులు, కౌన్సిలర్లు ముంజాల రవీందర్, దాట్ల శ్రీనివాస్, రాజేందర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సంబురాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



దొబ్బలపాడు మోడల్ స్కూల్‌లో విచారణ జరుపుతున్న ఎంఈవో

పీఈటీ అసభ్య ప్రవర్తనపై విచారణ

మహాముత్తారం, జనవరి6 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థినుల పట్ల పీఈటీ అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటనపై మండలంలోని దొబ్బలపాడు మోడల్ స్కూల్‌లో ఎంఈవో సంజీవరెడ్డి సోమవారం విచారణ చేపట్టారు. డి సెంబరు 26న హైదరాబాద్‌లో జరిగిన క్రీడలకు విద్యార్థి నులను తీసుకు వెళ్లిన సమయంలో మద్యం సేవించి వారి పట్ల పీఈటీ అసభ్యకరంగా ప్రవర్తించా డనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఎంఈవో విచారణ జరిపారు.

విద్యార్థినులు, ప్రిన్సిపాల్ రవి, ఉపాధ్యాయులతో విడివిడిగా మాట్లాడి వివరాలు సేకరించారు. విచారణ అనంతరం నివేదికను డీఈవో రాజేందర్‌కు సమర్పించనున్నట్టు తెలపారు. విచారణ సమయంలో ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

పులిపిరికి అరుదైన చికిత్స



పులిపిర్లపై చికిత్స చేస్తున్న దృశ్యం

» ఆకుపసరుతో నిమిషాల్లో తొలగింపు

వరంగల్ జిల్లా, జనవరి 6: పులిపిర్లకు వడియార మల్లికార్జున అరుదైన చికిత్స నందిస్తున్నారు. ఆకు పసరుతో నిమిషాల్లో శరీరంపై ఉన్న పులిపిర్లు తొలగిస్తామంటున్నారు. వరంగల్ జిల్లా, హన్మకొండలోని నక్కలగుట్ట, హోటల్ హరిత కాకతీయ, హన్మకొండ నందు ఆయన పులిపిర్లకు చికిత్స అందిస్తున్నారు.

ఈ నెల 6, 7, 8 తేదీల్లో మూడు రోజుల పాటు వాటికి చికిత్స అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం పలువురికి పులిపిర్లు తొలగించారు. సాధారణంగా మనిషిలో 7 రకాలుగా ఈ పులిపిర్లు కనిపిస్తాయన్నారు. ఏ రకమైన పులిపిరినైనా సరే తాము సేకరించిన పొడిని తడిపిన దూదితో పులిపిరిపై అద్ది తక్షణమే తొలగిస్తామన్నారు. అనంతరం అదే పొడి మళ్లీ పులిపిరి తొలగించిన ప్రదేశంలో అద్దుతామన్నారు. మంగళ, బుధవారం రెండు రోజుల్లో మాత్రమే వైద్యం అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 9849628485 నెంబర్లులోని సంప్రదించాలన్నారు.

కేసీఆర్‌ను కలిసిన నాగజ్యోతి



కేసీఆర్‌కు మొక్కను అందజేస్తున్న నాగజ్యోతి

ములుగు, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం కేసీఆర్‌ను ములుగు జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ బడే నాగజ్యోతి సోమవారం కలిశారు. తన జన్మదినం సందర్భంగా ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసంలో భర్త జగదీశ్‌తో కలిసి మొక్కను అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు.

25 నుంచి పీజీ సెమిస్టర్ పరీక్షలు

కేయూ క్యాంపస్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : కేయూ పరిధిలో జనవరి 25 నుంచి పీజీ రెగ్యులర్ కోర్సుల పరీక్షలు నిర్వహించనున్నట్లు పరీక్షల నియంత్రణాధికారి కట్ల రాజేందర్, అదనపు పరీక్షల నియంత్రణాధికారి బీఎస్ఎల్ సౌజన్య సోమవారం తెలిపారు. ఎంఏ, ఎంకామ్, ఎంఎస్సీ, ఎంటీఎం, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంహెచ్ఆర్ఎంతో పాటు ఇతర పీజీ కోర్సుల పరీక్షలన్నీ జనవరి 25, 27, 29, 31, ఫిబ్రవరి 3, 5వ తేదీల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. రెగ్యులర్, ఎక్స్, సప్లిమెంటరీ అభ్యర్థులందరూ పరీక్షలకు హాజరుకావాలని పేర్కొన్నారు.

గిరిజనుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



ఐటీడీఏ కార్యాలయంలో వినతులు స్వీకరిస్తున్న పీవో చిత్రామిశ్రా

ఏటూరునాగారం రూరల్, జనవరి6 (ఆంధ్రజ్యోతి): గిరిజనుల సమస్యలపై సత్వరంగా స్పందించాలని ఐటీడీఏ సెక్టోరియల్ అధికారులను పీవో చిత్రా మిశ్రా ఆదేశించారు. మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన గిరిజన దర్బార్‌లో గిరిజన వద్ద నుంచి ఆమె వినతులు స్వీకరించారు. వాటిపై అధికారులతో మాట్లాడుతూ గిరిజనులు తమ సమస్యలపై ఇస్తున్న వినతులను పరిశీలించి, వారి సమస్యలను సత్వరంగా పరిష్కరించాలన్నారు. గిరిజన దర్బార్‌లో మొత్తం 24 మంది గిరిజనులు తమ సమస్యలను పీవోకు విన్నవించారు. గిరి వికాసం పథకం ద్వారా పొలంలో బోరు వేయించి విద్యుత్తు సౌకర్యం కల్పించాలని తాడ్వాయి మండలం భూపతిపురం గ్రామానికి రైతులు మాల్కం దేవయ్య, మాల్కం కమల, పోడెం దేవయ్యలు వినతి పత్రం అందించారు. గ్రామంలో విద్యుత్తు సౌకర్యం లేక అవస్థలు పడుతున్నామని, విద్యుత్ సరఫరాను అందించాలని ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి జీపీ పరిధిలోని చింతలమోరి గొత్తికోయవాసులు విజ్ఞప్తి చేశారు. వాజేడు మండలంలోని పేరూరు నుంచి వాజేడుకు విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు సంతోష్, మల్లయ్య, తదితరులు వినతి పత్రం అందించారు. కన్నాయిగూడెం మండలం ఐలాపురంలో త్వరలో జరిగే సమ్మక్క- సారలమ్మ జాతరకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆ గ్రామానికి చెందిన లక్ష్మయ్య పీవోకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీడీ పోచం, ఎస్‌వో సురేష్‌బాబు, జేడీఎం కొండల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలో హమాలి కార్మికులు



సమ్మెతో వెలవెలబోతున్న కేసముద్రం ఎంఎల్ఎస్ పాయింట్ గోదాం



కేసముద్రంలో మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న హమాలీలు

- » ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి రవాణా బంద్
- » పాఠశాలలు, హాస్టళ్లకు నిలిచిన బియ్యం సరఫరా
- » వచ్చేనెల రేషన్ బియ్యం పంపిణీ కష్టమే
- » జిల్లాలో 6 ఎంఎల్ఎస్ పాయింట్లలో 132 మంది కార్మికులు
- » 1256 విద్యా సంస్థల్లో 99 వేల మంది విద్యార్థులు

కేసముద్రం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : ప్రజా పంపిణీ వ్యవస్థలో బియ్యం రవాణా చేసే పౌర సరఫరాల శాఖ గోదాం హమాలీలు జిల్లా వ్యాప్తంగా సమ్మె చేస్తుండడంతో రేషన్‌షాపులు, విద్యా సంస్థలకు బియ్యం సరఫరా నిలిచిపోయింది. ఈనెల 1 నుంచి సివిల్ సప్లై హమాలీల సమ్మె ప్రారంభం కాగా జనవరి కోటా బియ్యం అంతకు ముందే రేషన్‌షాపులకు రవాణా చేయడంతో సమ్మె ప్రభావం చౌక ధరల దుకాణాల్లో కనిపించడం లేదు. ఈ సమ్మె ఇలాగే కొనసాగితే వచ్చేనెల రేషన్ బియ్యం పంపిణీ నిలిచిపోనుంది. ఇప్పటికే కొన్నిచోట్ల పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, హాస్టళ్లలో వండేందుకు బియ్యం అయిపోయిన ప్రాంతాల్లో పొరుగున ఉన్న విద్యా సంస్థల నుంచి బియ్యం తాత్కాలికంగా తీసుకురావాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లాలో మహబూబాబాద్, కేసముద్రం, తొర్రూరు, మరిపెడ, గార్ల, కొత్తగూడెంలో పౌర సరఫరాల శాఖకు మండల్ లెవల్ స్టాక్ పాయింట్ (ఎంఎల్ఎస్)లలో 132 మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరంతా ప్రతీ నెల 20 నుంచి 31 వరకు ఆయా ఎంఎల్ఎస్ పాయింట్ గోదాంల నుంచి జిల్లాలోని రేషన్‌షాపులకు బియ్యం రవాణా చేస్తుంటారు. ఇతర రోజుల్లో ఎంఎల్ఎస్ పాయింట్ గోదాం వద్దకు వివిధ ప్రాంతాల్లోని మిల్లుల ద్వారా వచ్చిన లారీల నుంచి బియ్యం దిగుమతి చేస్తుంటారు. ఇలా ఎగుమతి, దిగుమతి కోసం క్వింటాన్‌కు రూ.26ను హమాలీ చార్జీలు చెల్లిస్తుండగా కార్మిక సంఘాలు, ప్రభుత్వం చర్చలు నిర్వహించి గత ఏడాది అక్టోబర్‌లో రూ.29లకు పెంచింది. అయితే ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు మాత్రం విడుదల చేయలేదు. ఈ ఉత్తర్వులు విడుదల చేసి పెంచిన రేట్లను అమలు చేయాలనే డిమాండ్‌తో కార్మికులు సమ్మె నిర్వహిస్తున్నారు.

పాఠశాలలు, హాస్టళ్లకు సమ్మె సంకటం

పౌర సరఫరాల శాఖ హమాలీ కార్మికుల సమ్మె ప్రభావం తొలుత మధ్యాహ్న భోజనం వడ్డించే ప్రభుత్వ పాఠశాలలు, వివిధ సంక్షేమ హాస్టళ్లపై పడుతోంది. జిల్లాలో 1127 పాఠశాలల్లో 67వేల మందికి మధ్యాహ్న భోజనం వండుతుండగా అన్ని రకాల సంక్షేమ హాస్టళ్లు 129 ఉండగా 32వేల మంది విద్యార్థులున్నారు. వెరసి 1256 విద్యాసంస్థల్లో 99వేల మంది విద్యార్థు లున్నట్లు పౌర సరఫరాల శాఖ రికార్డులు చెబుతున్నాయి. కొన్ని పాఠశాలల్లో బియ్యం సరిపోను నిల్వలు ఉన్నా మరికొన్ని పాఠశాలల్లో బియ్యం అయిపోయాయి. రెండు రోజుల క్రితం కేసముద్రం మండలంలోని ఒక పాఠశాలలో పూర్తిగా బియ్యం అయిపోవడంతో ట్రాలీ ఆటోతో ఎంఎల్ఎస్ పాయింట్ వద్దకు వెళ్లగా అక్కడ హమాలీలు సమ్మెలో ఉండడంతో బస్తాలు ఎగుమతి చేయడం లేదని తెలిపారు. దీంతో సదరు పాఠశాల నిర్వాహకులు ఖాళీ వాహనంతో తిరిగి వెళ్లారు. సదరు పాఠశాల సమీపంలోని హైస్కూల్ నుంచి తాత్కాలికంగా బియ్యాన్ని తీసుకువచ్చి మధ్యాహ్న భోజనం వండుతున్నారు. ఇదే తరహాలో జిల్లాలోని పలు పాఠశాలలు, అంగన్‌వాడీ, హాస్టళ్లలోను సర్దుబాటు చేసుకుంటున్నారు. మరోవైపు ఈ సమ్మె ఇలాగే కొనసాగితే విద్యా సంస్థల్లో భోజనం వండడం కష్టంగా మారడమే కాకుండా వచ్చే నెల రేషన్ షాపుల్లో బియ్యం పంపిణీ నిలిచిపోనుంది. రాబోయే ఇబ్బందు లను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం స్పందించి కార్మి కుల సమ్మెను విరమింపజేసి బియ్యం పంపిణీలో ఇబ్బందులు తొలగించాలని పలువురు కోరుతున్నారు.

ప్రతీ నెల 45 వేల క్వింటాళ్ల బియ్యం రవాణా

జిల్లాలోని 18 మండలాల్లోని రేషన్ డీలర్ల పరిధిలో ఆహార భద్రత కార్డులు 2,23,561 అంత్యోదయ 16,796, అన్నపూర్ణ కార్డులు 2 వెరసి 2,40,359 కార్డులున్నాయి. వీటిలో ఆహారభద్రత కార్డుల్లో 6,65,986 మంది లబ్ధిదారులున్నారు. అంత్యోదయ 49,805, అన్నపూర్ణ కార్డుల్లో ఐదుగురు వెరసి 7,04,796 మంది లబ్ధిదారులున్నారు. ఈ కార్డులకు ప్రతి నెలా 45,177 క్వింటాళ్ల బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఇక జిల్లాలో 559 మంది రేషన్ డీలర్లు ఉండగా ఇందులో గంగారం, కొత్తగూడ, బయ్యారం, గార్ల మండలాల్లో పౌర సరఫరాల శాఖతో పాటు గిరిజన సహకార సంస్థ(జీసీసీ) ఆధ్వర్యంలో నడిచే 50 రేషన్ షాపులు కలిసి ఉన్నాయి.

పెంచిన రేట్లను అమలు చేయాలి

పౌర సరఫరాల శాఖ హమాలీ కూలీ రేట్ల పెంపుపై గత ఏడాది అక్టోబర్‌లో ప్రభుత్వంతో ఒప్పందం జరిగింది. మూడు నెలలైనా రేట్ల పెంపును అమలు చేయకపోవడంతో సమ్మె చేయాల్సివచ్చింది. ఇప్పటికైనా ప్రభుత్వం సదరు జీవో విడుదలతో పాటు పెంచిన రేట్లను అమలు చేయాలి.



మంద భాస్కర్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు

ప్రతీ ఎకరాకు సాగునీరందిస్తాం

- » ఈ ప్రాంతాన్ని పట్టించుకోని గత ప్రభుత్వం
- » స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- » కొండాపూర్‌లో మినీ లిఫ్ట్ -1 పనులకు భూమి పూజ



మినీ లిఫ్ట్ పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

చిలుపూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలో ఉన్న ప్రతీ ఎకరాకు సాగునీరందించడమే లక్ష్యమని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం జనగామ జిల్లా చిలుపూరు మండలం కొండాపూర్ శివారులో మినీ లిఫ్ట్ -1 (ఎత్తిపోతల పథకం) పనులకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాదుల రిజర్వాయర్ల ద్వారా నియోజకవర్గంలోని మెజారిటీ గ్రామాలకు రెండు పంటలకు సాగునీరందుతోందన్నారు. కొండాపూర్, శ్రీపతిపల్లి, లింగంపల్లి ఎత్తైన ప్రదేశంలో ఉన్న కారణంగా భూగర్భ జలాలు త్వరగా అడుగంటేవన్నారు. సాగునీరందని గ్రామాలను దృష్టిలో ఉంచుకుని గత ప్రభుత్వం (బీఆర్ఎస్) మల్లన్నగండి, ఉప్పుగల్లు రిజర్వాయర్లపై లిఫ్ట్‌లను ఏర్పాటు చేస్తామని గొప్పలు చెప్పారే తప్ప, పనులు మాత్రం ప్రారంభించేదన్నారు. ఏడాదిన్నర క్రితం లిఫ్ట్ -2 పనులను మాత్రమే ప్రారంభించి వేలేరు మండలంలోని కొన్ని గ్రామాలకు మాత్రమే నీళ్లిచ్చారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో వచ్చే జూలై నాటికి మినీ లిఫ్ట్ -1 ద్వారా మల్లన్నగండి రిజర్వాయర్ నుంచి పైప్‌లైన్ పనులను పూర్తి సాగునీరందించడంతోపాటు, 75 కుంటలు, చెరువుల్లోకి 200ల రోజుల పాటు, గోదావరి జలాలను తరలించేందుకు కృషి చేస్తానన్నారు. వేలేరు మండలంలోని పీచరలో నిర్మిస్తున్న 220 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మార్చి నెలాఖరులోగా వినియోగంలోకి తీసుకొస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో చిలుపూర్ గుట్ట దేవస్థానం ట్రస్టుబోర్డు ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఏఎంసీ ఛైర్మన్ లావణ్య శిరీష్‌రెడ్డి, ఎస్ఈ సుధీర్, ఈఈ ప్రవీన్, డీఈలు శ్రీకాంత్, శంకరయ్య, ఏఈలు కమలాకర్, రాంబ్రహ్మం, శ్రీకాంత్, నాయకులు గడ్డమీది సురేశ్, రంగు రమేష్, మారబోయిన ఎల్లయ్య, యశ్వంత్‌రెడ్డి, పోలేపల్లి రంజిత్‌రెడ్డి, బొమ్మిశెట్టి బాలరాజు, ఏడవెళ్ళి మల్లారెడ్డి, పసుల వెంకటేశ్, గుర్రాల వెంకట్‌రెడ్డి, ఊరడి సతీష్, కొయ్యడ రాందాస్ పాల్గొన్నారు.

దళితబంధు డబ్బులు చెల్లించాలి



ఆత్మగౌరవ సభలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు మహేష్

ములుగు కలెక్టరేట్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ లోపు రెండో విడత దళితబంధు లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని దళితబంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోగిల మహేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితబంధు సాధన సమితి ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ములుగులోని డీఎల్ఆర్ గార్డెన్‌లో సోమవారం జరిగిన ఆత్మగౌరవ సభలో ఆయన మాట్లాడారు. అంతకుముందు బస్టాండ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏరియా వైద్యశాల నుంచి డీఎల్ఆర్ గార్డెన్ వరకు లబ్ధిదారులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మహేష్ మాట్లాడుతూ దళితబంధు డబ్బుల విషయంలో ప్రభుత్వానికి ఎంతో సమయం ఇచ్చామని, అయినా నిధులు విడుదల చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా దళితబంధు డబ్బులు అందజేయాలని, లేకుంటే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏజీ పీ మేకల గౌతమ్‌కుమార్, బీఆర్ఎస్ నియోజ కవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి, వివిధ రాజకీయపార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. రాష్ట్ర కోఆర్డినేటర్ మడి కొండ రమేష్, నాయకులు దర్శనాల సంజీవ, కావేరి చిన్నికృష్ణ, రాజేష్, శ్రీనివాస్, రమేష్, రామన్న, శంకర్ పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

రేగొండ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని బాగిర్తిపేటకు చెందిన దుర్గాభవాని ట్రేడర్ రైస్‌మిల్‌లో నిల్వ చేసిన పీడీఎస్ బియ్యాన్ని సోమవారం రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. మొత్తం 450 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని లింగాలలోని లక్ష్మీట్రేడర్‌కు పంపించినట్లు భూపాలపల్లి సివిల్ సప్లయ్స్ ఏసీఎస్‌వో వేణు తెలిపారు. అక్రమంగా నిల్వ చేసిన ఆ మిల్లుపై పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు ఈ దాడులలో నాయబ్ తహసీల్దార్ రజాక్, ఆర్ఐ నరేష్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్లు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలు ఏర్పాటు చేయాలి

ఏటూరునాగారం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పెసా గ్రామసభలు ఏర్పాటు చేయాలని ఏజెన్సీ దళితుల సేవా సంఘం (ఏడీఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు తిప్పనపల్లి సుదర్శన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ గుర్రం జగదీశ్వర్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. ఏజెన్సీ చట్టాలు, భూబదలాయింపు విధానాలు కఠినంగా మారుతున్నాయని, దీనివల్ల ఏజెన్సీ దళితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీ దళితుల సమ స్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. 2006 పార్లమెంట్ చట్టం ప్రకారం షెడ్యూల్ గ్రామాల్లో పెసా గ్రామ సభలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ చట్టం సక్రమంగా అమలు కాకపోవడం వల్ల ఏజెన్సీ దళితులు తమ హక్కులను కోల్పోతున్నారని తెలిపారు.

సంక్రాంతికి స్పెషల్ రైళ్లు

కాజీపేట మీదుగా నడవనున్న పలు సర్వీసులు

కాజీపేట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి పండుగ రద్దీ దృష్ట్యా కాజీపేట మీదుగా పలు ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపా రు. జనవరి 13న (07487) నాందేడ్ - కాకినాడ స్పెషల్ రైలును నడుపనున్నారు. ఈ రైలుకు కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం రైల్వే స్టేషన్లలో హాల్టింగ్ సౌకర్యం కల్పించారు. (02764) చర్లపల్లి - తిరుపతి స్పెషల్ రైలు జనవరి, 8, 11, 15 తేదీలలో నడవనుంది. (02763) తిరుపతి- చర్లపల్లి ఎక్స్‌ప్రెస్ స్పెషల్ రైలు, ఈ రైలుకు జనగామ, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం స్టేషన్‌లలో హాల్టిం గ్ సౌకర్యం కల్పించారు. (0765 5) కాచీగూడ - తిరుపతి స్పెషల్ రైలు జనవరి 16 న (07656) తిరుపతి - కాచీగూడ ఎక్స్‌ప్రెస్ స్పెషల్ రైలు జనవరి 10, 17 తేదీల్లో నడవనుంది. ఈ రైలు జనగామ, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర రైల్వే స్టేషన్లలో హాల్టింగ్ కల్పించినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

రైళ్ల సమయాల్లో స్వల్ప మార్పులు

ప్రతి ఏడాది కొత్త సంవత్సరంలో పలు రైళ్ల రాకపోకల సమయాల్లో స్వల్ప మార్పు చేసే రైల్వే శాఖ ఈ ఏడాది కూడా స్వల్ప మార్పులు చేసింది. కాజీపేట మీదుగా వెళ్లే రైళ్ల సమయాల్లో మార్పులు ఇలా ఉన్నాయి. (17011) సికింద్రాబాద్ - కాగజ్‌నగర్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ కాజీపేటకు ఉదయం 7.08 వచ్చి 7.10 గంటలకు వెళ్తుంది. (12723) హైదరాబాద్ - న్యూఢిల్లీ తెలంగాణ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ కాజీపేటకు ఉదయం 7. 50 వచ్చి 8 గంటలకు వెళ్తుంది. (12759) చెన్నై ఎగ్మోర్ - హైదరాబాద్ చార్మినార్ ఎక్స్‌ప్రెస్ కాజీపేటకు ఉదయం 4.33 వచ్చి 4.35 గంటలకు వెళ్తుంది. (17202) సికింద్రాబాద్ - గుంటూర్ గోల్కొండ ఎక్స్‌ప్రెస్ కాజీపేటకు మధ్యాహ్నం 2.48 వచ్చి 2.50 గంటలకు వెళ్తుంది. (17659) సికింద్రాబాద్ - భద్రాచలం రోడ్డు కాకతీయ ఫాస్ట్‌ప్యాసింజర్ కాజీపేటకు సాయంత్రం 7.48 వచ్చి 7. 50 గంటలకు వెళ్తుంది. (18520) ముంబై - విశాఖపట్నం లోకమాన్య తిలక్ (ఎల్‌టీటీ) కాజీపేటకు రాత్రి 9. 43 వచ్చి 9. 45 గంటలకు వెళ్తుంది.

బీసీ నాయకుడికి జాతీయ అవార్డు



అవార్డు అందుకుంటున్న శ్రీనివాస్

మహదేవపూర్ రూరల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన బీసీ సంఘం జాతీయ నాయకుడు పంతకాని శ్రీనివాస్‌కు మహాత్మా జ్యోతిబా పూలే జాతీయ అవార్డు లభించింది. బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఈ పురస్కారాన్ని అందించారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని ఈ కార్యక్రమం జరిగింది.

ఖాళీ ప్రదేశాల్లోనే పతంగులు ఎగురవేయాలి

విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్‌నాయక్

భూపాలపల్లి టౌన్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ లైన్లకు ఇబ్బందులు కలగకుండా ఖాళీ ప్రదేశాల్లో మాత్రమే పతంగులు ఎగురవేయాలని విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ (ఎస్ఈ) మల్చూర్‌నాయక్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులు ఎగురవేయడం ఆనవాయితీ వస్తోందని పేర్కొన్నారు. విద్యుత్ లైన్లకు దూరంగా పతంగులు ఎగురవేయడం శ్రేయస్కరమని తెలిపారు. విద్యుత్ లైన్, పరికరాలపై పతంగులు, దారం పడితే వాటి ద్వారా ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. రోడ్లపై తీగలు తెగిపడి ఉన్నట్లు గమనిస్తే విద్యుత్ శాఖ వారి టోల్‌ఫ్రీ నెంబరు 1912కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

వరంగల్ మార్కెట్ ధరలు

(రూ. వేలల్లో)

పంట	క్వింటా గరిష్ఠం	క్వింటా కనిష్ఠం
మక్కలు	2565	2345
పల్లికాయ (సూక)	7000	5600
పల్లికాయ (పచ్చిది)	4750	4500
కందులు	-	-
పెసళ్లు	7500	4000
పత్తి	7110	5800
కొత్త పత్తి	-	-
పసుపు (కాడి)	11625	10235
పసుపు (గోల)	-	-
తేజ మిర్చి	13000	9000
తేజ ఏసీ	15400	14000
వండర్‌హాట్ ఏసీ	14500	13000
యూఎస్ 341 ఏసీ	14000	11000
యూఎస్ 341కొత్తది	15011	14500
తేజ మిర్చి కొత్తది	15500	12000
తాలు మిర్చి	6500	3000

- వరంగల్ వ్యవసాయం

విద్యుత్ తీగ తగిలి వ్యవసాయ కూలీ మృతి

మహబూబాబాద్ మండలం మోట్లతండాలో ఘటన



వెంకన్న (ఫైల్)

మహబూబాబాద్ రూరల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : అడవి పందుల నుంచి పంట రక్షణకు ఏర్పాటు చేసిన కరెంట్ తీగకు ప్రమాదవశాత్తు తగిలి, విద్యుదాఘాతానికి గురై వ్యవసాయ కూలీ దుర్మరణం చెందాడు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా మోట్లతండాలో ఆదివారం చోటు చేసుకుంది. మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపికరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. మొట్లతండాకు చెందిన రైతులు వర్రె ఉప్పలయ్య, బాదావత్ చంద్రులు తమకున్న రెండెకరాల్లో బొబ్బరి, వేరుశనగ పంటలను సాగు చేశారు. అడవి పందులు, కోతుల బెడద నుంచి పంటలను రక్షించుకునేందుకు చుట్టూ విద్యుత్ తీగలను ఏర్పాటు చేశారు. అదే గ్రామానికి చెందిన చెన్నబోయిన వెంకన్న (50) హైదరాబాద్‌లో ఉంటూ కూలీనాలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. 15 రోజుల క్రితం వెంకన్న మొట్లతండాకు వచ్చాడు. వర్రె ఉప్పలయ్య, బాదావత్ చంద్రులు కోతుల నుంచి పంటను రక్షించేందుకు ఆదివారం వెంకన్నను కూలీకి తీసుకువెళ్లారు. చేను చుట్టూ ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు రాత్రి కరెంట్ సరఫరా చేసి, ఉదయం వేళల్లో తొలగించేవారు. కానీ, ఆదివారం ఉదయం విద్యుత్ సరఫరాను నిలిపివేయకపోవడంతో ఇది గమనించని వెంకన్న విద్యుత్ తీగలను తగిలాడు. వెంటనే విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఆదివారం సాయంత్రం రైతులు పంటచేను వద్దకు వెళ్లి చూడగా, విద్యుదాఘాతంతో వెంకన్న మృతి చెంది విగతజీవిగా కన్పించాడు. వెంటనే ఈ విషయాన్ని వెంకన్న కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. రూరల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం వెంకన్న మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య సుభద్ర, ఇద్దరు కుమార్తెలు నాగమణి, మమత, కుమారుడు సంతోష్ ఉన్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దీపికరెడ్డి తెలిపారు.

గాలి పటమా.. పద..పద

- పల్లె, పట్టణాల్లో మొదలైన పతంగుల పండుగ
- మార్కెట్‌లో ఆకర్షిస్తున్న రంగురంగుల కైట్‌లు
- చైనా మాంజాపై తీవ్ర వ్యతిరేకత



అమ్మకానికి సిద్ధంగా ఉన్న దారం చెరకలు

వరంగల్ కల్చరల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి అనగానే.. ముగ్గులు, గొబ్బెమ్మలు, భోగిపండ్లు, హరిదాసు కీర్తనలతో పాటు వెంటనే గుర్తొచ్చేవి గాలిపటాలు. పంచవన్నెల పతంగులకు మంజా దారం కట్టి మైదానంలోకి వెళ్లి ఆకాశంలోకి ఎగరేస్తే ఆ మజాయే వేరు. సంక్రాంతికి నెల రోజుల ముందు నుంచే పల్లెలు, పట్టణాల్లో పండుగ సందడి ప్రారంభమవుతుంది. పిల్లలు, పెద్దలు.. ముఖ్యంగా యువతీయువకులు ఆసక్తితో పతంగులు ఎగరేస్తారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో ఈ పండుగకు గుర్తింపు లేకపోవడం బాధాకరం.



అమ్మకానికి సిద్ధంగా ఉన్న గాలిపటాలు

రంగురంగుల గాలిపటాలు

పతంగుల పండుగ వచ్చిందంటే సందడే సందడి.. చిన్నారులు ఆనందోత్సవాలతో పతంగులను ఎగరవేస్తారు. ఇప్పటికే మార్కెట్‌లోకి రంగురంగుల గాలిపటాలు వచ్చాయి. వీటితో పాటు రీల్ దారం, మాంజ, చెరక లాంటి వస్తువులతో దుకాణాలు సందడిగా మారాయి.

చైనా మాంజ ప్రమాదకరం

ఇటీవల కాలంలో చైనా మాంజ మార్కెట్‌లోకి వచ్చింది. దాన్ని ఉపయోగిస్తే ప్రమాదాలు జరుగుతున్నాయి. పలువురు మృతి చెందారు. దీంతో ప్రభుత్వం చైనా మాంజ వినియోగంపై నిషేధం విధించింది.

కానరాని కైట్ ఫెస్టివల్

పతంగుల పండుగను తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం హనుమకొండలో కైట్ ఫెస్టివల్‌ను నిర్వహించింది. ఈ వేడుకకు దేశ నలుమూలల నుంచి, విదేశాల నుంచి కూడా డెలిగేట్లు హాజరయ్యారు. కాని ఆ తర్వాతి కాలంలో నిర్వహించలేదు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఎలాంటి కార్యక్రమాన్ని చేపట్టలేదు. దీంతో కైట్‌ఫెస్టివల్ కానరాకుండా పోయింది.



పతంగులు, మాంజలు విక్రయిస్తున్న నిర్వాహకులు

ప్రభుత్వం మళ్లీ పతంగుల పండుగకు గుర్తింపు ఇచ్చి వేడుక జరుపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సంక్రాంతి సెలవుల్లో పతంగుల జోరు

సంక్రాంతి పండుగకు దాదాపు వారం పది రోజులు విద్యా సంస్థలకు ప్రభుత్వం సెలవులు ప్రకటిస్తుంది. సంక్రాంతి, భోగి, కనుమతో మూడు రోజులు సాధారణ సెలవులు ప్రతీ ఒక్కరికి లభిస్తాయి. ఈ మూడురోజులు ప్రతీ ఒక్కరు గాలి పటాలు ఎగరవేస్తారు. పల్లెలు, పట్టణాల్లో పతంగుల జోరు కొనసాగుతుంది. పలుచోట్ల పోటీలు నిర్వహించి బహుమతులు కూడా ఇస్తారు.



విక్రయానికి సిద్ధంగా ఉన్న పతంగులు

వేద విశ్వవిద్యాలయం.. ఎక్కడో.. ఎప్పుడో?

(5వ పేజీ తరువాయి)

కొనసాగించేలా వేదిక్ వర్సిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో వేద యూనివర్సిటీకి అనువైన ప్రాంతాన్ని ఎంపిక చేయాలని, అందుకోసం వివిధ పీఠాల అధిపతులను, పండితులను, స్వాముల సూచనలను, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని దేవాదాయశాఖ అధికారులను ప్రభుత్వం ఆదేశించించినట్లుగా సమాచారం. ఏపీలోని వేద విశ్వవిద్యాలయాన్ని 50 ఎకరాల్లో నిర్వహిస్తున్నారు. అదే తరహాలో తెలంగాణలో కూడా యూనివర్సిటీకి కనీసం 30 ఎకరాల నుంచి 50 ఎకరాల వరకు స్థలం అవసరంగా గుర్తించారు. దీంతో పలు పుణ్యక్షేత్రాల్లో వర్సిటీకి కావాల్సిన స్థలం, సౌకర్యాలపై దేవాదాయశాఖ అధికారులు అన్వేషణ ప్రారంభించినట్లుగా తెలిసింది.

ఏ పుణ్యక్షేత్రం.. వేద విద్యకు వేదికయ్యేనో?

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు టీటీడీ ద్వారా తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం అనేక కార్యక్రమాలు, కోర్సులను నిర్వహించేది. 2014లో తెలుగు రాష్ట్రాల విభజన తరువాత ఆధ్యాత్మికతను విస్తరించి, భావితరాలకు మన సంస్కృతి, సంప్రదాయలను అందించే బోధన లేకుండా పోయింది. దీంతో 2019లోనే అప్పటి ప్రభుత్వం కాళేశ్వరం క్షేత్రంలోనే గోదావరి తీరాన వేద కళాశాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినా అడుగులు ముందుకు పడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వేదిక్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తుంది. అయితే గోదావరి తీరంతో పాటు యముడు, శివుడు ఒకే పానపట్టంపై రెండు లింగాల రూపంలో వెలిసిన కాళేశ్వరంలోనే వేద విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. అంతేకాకుండా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న మంథని నియోజకవర్గం పరిధిలోనే కాళేశ్వరం ఉండటం, ఈ ప్రాంతంలో బ్రాహ్మణ సామాజిక వర్గం ఎక్కువగా ఉండటంతో కాళేశ్వరం వేద కళాశాలకు అనువైన ప్రాంతంగా భావిస్తున్నారు. అయితే తెలంగాణలో ఎక్కువ మంది భక్తులకు ఇలవేల్పుగా ఉన్న వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి పుణ్యక్షేత్రం వద్ద వేద విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలనే ఒత్తిడి కూడా ఉంది. విశ్వవిద్యాలయానికి కావాల్సిన 30 ఎకరాల భూమిని కూడా ఇచ్చేందుకు దేవాదాయశాఖ అధికారులు ముందుకు వస్తున్నారు. ఇక చదువుల తల్లి సరస్వతి నిలయమైన బాసర, ఉగ్రమాత, చల్లని కరుణమాత భద్రకాళి వెలిసిన వరంగల్‌లో కూడా వేద విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సొంత ప్రాంతం కావటంతో వరంగల్‌లోని భద్రకాళి పుణ్యక్షేత్రం వద్ద ఈ కళాశాల ఏర్పాటు చేయాలని మంత్రిపై స్థానికంగా ఒత్తిడి పెరుగుతోంది. అయితే దేశంలో అనేక ప్రాంతాల్లో ఉన్న వేదిక్ వర్సిటీలు వైష్ణవాలయల్లోనే ఏర్పాటు చేశారు. ఏపీలో కూడా తిరుపతి వేంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలోనే ఈ యూనివర్సిటీ ఉంది. అదే అనవాయితీగా వస్తే తెలంగాణలో ప్రముఖ వైష్ణవ క్షేత్రాలను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. గోదావరి తీరాన ఉన్న ధర్మపురిలో వేద విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నారు. అలాగే భద్రాచలం, యాదగిరిగుట్ట ఆలయాలను కూడా పరిశీలిస్తున్నారు. అయితే రాజకీయ ఒత్తిళ్లు, స్థల అనుకూలత, సౌకర్యాలను బట్టి వేములవాడ, కాళేశ్వరం, ధర్మపురి లేదంటే భద్రకాళి పుణ్యక్షేత్రాల్లోనే వేదిక్ వర్సిటీ ఏర్పాటుకు అధికారులు ప్రాధాన్యమిచ్చే అవకాశమున్నట్టు ప్రచారం జరుగుతోంది.

పాత్రికేయులు ఎంఎస్ ఆచార్య

విగ్రహం ఏర్పాటునకు సన్నాహాలు

- పాలకొల్లులో సిద్ధమవుతున్న విగ్రహం
- శత జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు
- వరంగల్ ప్రెస్ క్లబ్‌లో విగ్రహం ఏర్పాటునకు లేఖ రాసిన శ్రీధరాచార్య
- నగర ప్రధాన కూడలిలోనూ ఏర్పాటునకు స్థల పరిశీలన



హనుమకొండ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : పత్రికా రంగంలో అర్థశతాబ్దం పాటు విశేషమైన కృషి చేసిన వరంగల్ వాణి దినపత్రిక, జనధర్మ జాతీయ వారపత్రిక వ్యవస్థాపకులు స్వర్గీయ ఎంఎస్ ఆచార్య విగ్రహాన్ని వరంగల్ నగరంలో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఆచార్య శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆయన స్మృత్యర్థం నగరంలో ఏదైనా ఒక చోట ప్రధాన కూడలిలో విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు స్థల పరిశీలన జరుగుతోంది. వరంగల్, హనుమకొండ, కాజీపేట పట్టణాల్లో అనువైన చోట విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. గోదావరి జిల్లా పాలకొల్లులోని మర్లపూడిలో విగ్రహం తయారవుతోంది. కాగా, హనుమకొండ బస్‌స్టేషన్ సమీపంలోని వరంగల్ ప్రెస్ క్లబ్‌లో ఆచార్య విగ్రహం ఏర్పాటుకు అనుమతి కోరుతూ ఆయన కుమారుడు కేంద్ర సమాచార పూర్వ కమిషనర్ డాక్టర్ మాడభూషి శ్రీధరాచార్యులు ఈనెల 7వ తేదీన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజుకు లేఖ రాశారు. 1924లో జన్మించిన ఆచార్య 1958లో జనధర్మ జాతీయ వారపత్రికను, 1980లో వరంగల్ వాణి పేరుతో స్థానిక దిన పత్రికను ప్రారంభించి ఉమ్మడి వరంగల్ జిల్లా సమస్యలను ఎత్తి చూపడం ద్వారా వాటి పరిష్కారానికి ఒక నిఖార్సయిన జర్నలిస్టుగా తన వంతు కృషి చేశారు. మాడభూషి శ్రీధరా చార్యతో పాటు వార్త పత్రిక సంపాదకులుగా పని చేసిన టంకశాల అశోక్, దామెర్ల సాయిబాబ తదితరులు ఆచార్య శిష్యులే.

రామప్ప అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

పర్యాటక, సాంస్కృతిక శాఖ సెక్రటరీ స్మితా సబర్వాల్

వెంకటాపూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): రామప్ప పర్యాటక ప్రాంత అభివృద్ధికి ప్రసాద్, సాస్కి ప్రాజెక్టుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ సెక్రటరీ స్మితా సబర్వాల్ అన్నారు. ములుగు జిల్లా పర్యటనలో భాగంగా ఆమె వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో ఉన్న రామప్ప దేవాలయాన్ని సందర్శించగా కలెక్టర్ టీఎస్.దివాకర పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు .ఈసందర్భంగా రామప్ప దేవాలయం పరిధిలో జరుగుతున్న ప్రసాద్, సాస్కి ప్రాజెక్టుల పనుల గురించి కలెక్టర్ ఆమెకు వివరించారు. ప్రసాద్ స్కీం ద్వారా నిర్మిస్తున్న షాపింగ్‌కాంప్లెక్స్, పార్కింగ్, ఇంటర్ప్రిటేషన్ సెంటర్ పనులను పర్యవేక్షించిన స్మిత సబర్వాల్ హరిత కాటేజీలను సందర్శించారు. గత సంవత్సరం రూ.60కోట్లు ప్రసాద్ స్కీం ద్వారా మంజూరైన పనులు, ఈసంవత్సరం సాస్కి స్కీం ద్వారా రూ.73 కోట్ల నిధులు మంజూరైన నేపథ్యంలో రామప్ప పరిసర ప్రాంతాల్లో పర్యాటకులను ఆకట్టుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో లైట్‌అండ్ సౌండ్‌షో ఏర్పాటుపై చర్చించారు. ఆలయంలోని కల్యాణ మండపం పనులను పరిశీలించిన త్వరగా పూర్తిచేసి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలని ఏఎస్ఐ అధికారులకు సూచించారు. ఆలయ తూర్పు ముఖద్వారానికి వెళ్తున్న క్రమంలో ఉన్న రోడ్డును వెడల్పు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాశ్‌రెడ్డి, హెరిటేజ్ డైరెక్టర్ లక్ష్మి, పర్యాటక అభివృద్ధి సంస్థ ఇంజనీర్స్ జనరల్ మేనేజర్, ప్రాజెక్టు కన్సల్టెంట్స్ సత్యనారాయణమూర్తి, కేంద్ర పురావస్తుశాఖ అధికారి హెచ్ఆర్ దేశాయ్, ఆర్కియాలజీ డిప్యూటీ సూపరింటెండెంట్ రోహిణి పాండే, ఆర్కియాలజీ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎం.నవీన్‌కుమార్, వరంగల్ సబ్ సర్కిల్ ఇన్‌చార్జి, తెలంగాణ హెరిటేజ్ డైరెక్టర్ రాములు నాయక్, డిప్యూటీ డైరెక్టర్ మల్లునాయక్, ములుగు ఆర్డీవో వెంకటేశ్, పర్యాటక అభివృద్ధి సంస్థ డీఈ ధన్‌రాజ్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ సూర్యకిరణ్, పంచాయతీరాజ్, ఇరిగేషన్‌శాఖల అధికారులు పాల్గొన్నారు.



రామప్ప దేవాలయ పరిసరాలను పరిశీలిస్తున్న స్మితా సబర్వాల్

ఓపెన్ కాస్ట్ వల్ల రామప్పకు ముప్పు

పీవీ నర్సింహరావు ఓపెన్ కాస్ట్ గని వల్ల యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి ముప్పువాటిల్లే అవకాశం ఉందని, దీనిని నిలిపివేయాలని కోరుతూ పర్యాటక, సాంస్కృతిక శాఖ సెక్రటరీ స్మితాసబర్వాల్ రామప్ప పరిరరక్షణ కమిటీ కన్వీనర్ ఆకిరెడ్డి రామ్మోహన్‌రావు వినతిపత్రం అందజేశారు. 850 సంవత్సరాల చరిత్ర గల వైభవానికి ఓపెన్ కాస్ట్ గని వల్ల ముప్పు పొంచి ఉందని పేర్కొన్నారు.

కోటగుళ్ల మరమ్మతు ప్రారంభించాలి

గణపురం (ఆంధ్రజ్యోతి): కాకతీయుల కట్టడమైన కోటగుళ్ల ప్రాథమిక మరమ్మత్తు పనులను వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసుల శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ అన్నారు మండల కేంద్రంలోని కోటగుళ్లను, గణపసముద్రం కట్టడాలను పర్యాటక శాఖ ఎండీ ప్రకాశ్‌రెడ్డి, కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి సందర్శించారు.

కోటగుళ్ల ప్రాంతంలో పర్యాటకుల సందర్శన, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కోటగుళ్ల పర్యాటకులను ఆకర్షించే విధంగా మెరుగుపరిచే విధంగా మరమ్మతులు పనులు చేపట్టాలని సూచించారు. ఈ నెలాఖరు కల్లా పనులు పూర్తయ్యేలా పనలుఅ చేపట్టాలన్నారు. అనంతరం గణపురం రిజర్వాయర్‌ను ఆమె పరిశీలించారు. పర్యాటకులకు విడిది, బోటు సౌకర్యాల కల్పన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పర్యాటకులకు సౌకర్యాలను అందించేందుకు కాటేజీలు, బోటు షికారులు ఇతర అభివృద్ధి పనులు, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న రహదారి పనులను వేగవంతం చేయాలని అన్నారు.

బ్లాక్ బెర్రీ దీవిని సందర్శించిన సబర్వాల్

మేడారం (ఆంధ్రజ్యోతి): తాడ్వాయి మండలం మొండ్యాల తోగు సమీపంలోని బ్లాక్ బెర్రీ దీవిని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ సందర్శించారు. పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాశ్ రెడ్డి, కలెక్టర్ దివాకరతో కలిసి పర్యటించారు. ప్రకృతిని ఆస్వాదిస్తూ పర్యాటకులకు ఆహ్లాదం కలిగించేలా బ్లాక్ బెర్రీ దీవిలో సౌకర్యాలు కల్పించడం అభినందనీయమన్నారు.

ఆర్టీసీని దండుగ కాకుండా

పండుగ చేశాం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన మంత్రులు, ఎమ్మెల్యేలు



మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి

హనుమకొండ టౌన్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : గత పదేళ్ల ఫామ్‌హౌస్ పరిపాలనకు చరమగీతం పాడి పేదోడి ప్రభుత్వం మార్పు కోసం కాంగ్రెస్‌ను గెలిపించారని, ఇందిరమ్మ ప్రభుత్వంలో ఆర్టీసీని దండుగ కాకుండా పండుగలా చేసి ఆదాయం పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించారని వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లాకు పలు రూట్లలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ బస్సులను హనుమకొండ హయగ్రీవాచారి గ్రౌండ్‌లో రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా మంత్రి కొండా సురేఖ, శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్.నాగరాజు, వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు సత్యశారద, ప్రావీణ్యలు కలిసి ఎలక్ట్రిక్ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన తప్పులు సవరించుకునేందుకు అసెంబ్లీకి రావాలని అన్నారు. 80వేల పుస్తకాలు చదివిన కేసీఆర్ వేలాది కోట్లు దోచుకున్నారని, రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని మండిపడ్డారు. నెలకు రూ.6,500 కోట్లు మిత్తీలకే కేసీఆర్ చేసిన అప్పులకు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని, ఎన్నికల్లో ఇవ్వని హామీలు కూడా ప్రజల కోసం అత్యవసరమైన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని నాయకులు దోచుకోవడం కోసం రాలేదని, ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసం పనిచేస్తున్నారని తెలిపారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 2023 డిసెంబరు 7న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రమాణస్వీకారం చేసిన వెంటనే డిసెంబరు 9న రాష్ట్రంలో మహిళలకు మహాలక్ష్మి పథకంతో ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించినట్లు తెలిపారు. ఏడాది కాలంలో ఒక కోటి 25 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకున్నట్లు తెలిపారు. వరంగల్ జిల్లాకు మొత్తం 112 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించగా ప్రస్తుతం 50 బస్సులు ప్రారంభించుకున్నట్లు తెలిపారు.

మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎంతో మంది పేద ప్రజలకు ఉపయోగం జరిగిందన్నారు. గ్రామీణ స్థాయి నుంచి వివిధ ఆస్పత్రులకు సమస్యలపై ఉచిత బస్సు ప్రయాణం చేసి హైదరాబాద్‌లోని ఉస్మానియా, గాంధీ, ఇతర ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం చేసుకున్నట్లు గుర్తుచేశారు. ప్రతిపక్ష పార్టీల విమర్శలను కాంగ్రెస్ శ్రేణులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్‌ను రెండవ రాజధానిగా చేసేందుకు ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. రూ.6 వేల కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినట్లు చెప్పారు.

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని విమర్శించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు మాట్లాడుతూ అభివృద్ధికి బీఆర్ఎస్ ఆటంకం కలిగిస్తుందన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి ప్రయాణికులకు అదనపు ఆర్టీసీ బస్సులు కేటాయించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఈడీ మునిశేఖర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, మేయర్ గుండు సుధారాణి, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ఇతర ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీపై భట్టి ఫొటోను మరిచిన అధికారులు

సోమవారం ఆర్టీసీ అధికారులు 50 ఎలక్ట్రిక్ బస్సులను మంత్రులతో ప్రారంభించారు. స్టేజీ వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై ఆర్టీసీ అధికారులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫొటోను ఏర్పాటు చేయలేదు. అక్కడికి వచ్చిన అధికారులు, కాంగ్రెస్ నాయకులు గుర్తించి ఉప ముఖ్యమంత్రి ఫొటో లేదని చెప్పడంతో వెంటనే అప్రమత్తమైన ఆర్టీసీ అధికారులు తాత్కాలికంగా భట్టి విక్రమార్క ఫొటోను అతికించారు. ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన మంత్రులు కార్యక్రమం ముగింపు తర్వాత కాంగ్రెస్ నాయకుడు పెరుమాండ్ల రామకృష్ణ తీసుకొచ్చిన డప్పులను మంత్రులకు ఇచ్చారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి స్టేజిపై డప్పు కొట్టారు.వరంగల్ రీజియన్‌కు వచ్చిన 50 ఎలక్ట్రిక్ బస్సులను జెండా ఊపి ప్రారంభించి నగరంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు ఎలక్ట్రిక్ బస్సుల్లో పర్యటించారు.

పోలీసుల బందోబస్తు

హనుమకొండలోని బాలసముద్రంలో పోలీసులు మంత్రుల పర్యటనలో భాగంగా భారీ బందోబస్తు నిర్వహించారు. హయగ్రీవాచారి గ్రౌండ్ వద్ద మంత్రుల పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు అధికారులు వివిధ బలగాల సిబ్బందితో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనుమానితులను ప్రాంగణంలోకి రాకుండా అడ్డుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకపోవడంతో మంత్రుల పర్యటనలో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

హైదరాబాద్‌కు దీటుగా

వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం

20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇవ్వడమే లక్ష్యం

- భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి రూ.12 వేలు
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇన్‌సెట్లో మాట్లాడుతున్న మంత్రులు

హనుమకొండ కలెక్టరేట్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌కు దీటుగా ఉమ్మడి వరంగల్ జిల్లాను అభివృద్ధి చేయాలనే ఆలోచన సీఎం రేవంత్‌రెడ్డిదని రెవెన్యూ శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దానికి అనుగుణంగా ప్రభుత్వం ఏర్పాటై మొదటి సంవత్సరం పూర్తి కాకముందే సీఎం రెండు సార్లు వరంగల్ వచ్చారన్నారు. హనుమకొండ కలెక్టరేట్‌లో సోమవారం మంత్రి పొంగులేటి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి గృహ నిర్మాణ శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతి, భద్రకాళి చెరువు పూడికతీత, అభివృద్ధి, తదితర అంశాలపై కలెక్టర్లు, అధికారులు, ఎమ్మెల్యేలు, ఎంపీతో కలిసి దిశానిర్దేశం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి మొదటిసారి వరంగల్ పర్యటనకు వచ్చిన సందర్భంగా చేయాల్సిన అభివృద్ధిపై స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించి అభిప్రాయాలు తీసుకుని వరంగల్ ఎయిర్‌పోర్ట్, వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా తనకు బాధ్యతలు అప్పగించారన్నారు. రెండోసారి వచ్చినప్పుడు అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని, నిధులు వరదలా విడుదల చేశారని, అలాగే 2041 మాస్టర్ ప్లాన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. భద్రకాళి చెరువు పూడికతీత, వివిధ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన టెండర్లు పిలిచామన్నారు. హైదరాబాద్ తరహాలో వరంగల్‌లో కూడా కొన్ని ఎలక్ట్రికల్ బస్సులు లాంఛనంగా ప్రారంభించామన్నారు. సంక్రాంతి లోపు రెండో విడతలో మరికొన్ని ఎలక్ట్రికల్ బస్సులు ఇస్తామన్నారు. దేశంలో టీజీఎస్ఆర్టీసీని మోడల్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఆ శాఖను మంత్రి పొన్నం ప్రభాకర్ ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. గృహ నిర్మాణ శాఖకు సంబంధించి 2004 నుంచి 2014 వరకు 25 లక్షల ఇళ్లు కట్టించిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిదని మంత్రి పొంగులేటి అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని చెప్పి కలలు కలలుగానే ఉంచిందన్నారు. ఇండ్ల నిర్మాణం చేసి మొండిగా వదిలేసిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్లు, ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరు చేస్తూ, 4 సంవత్సరాల్లో 80 లక్షల ఇండ్లు నిర్మించే లక్ష్యంతో ముందుకెళుతుందన్నారు. సంక్రాంతికి ఇందరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, గతంలో ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకోనివారు ఉంటే సంబంధిత ఎంపీడీవో కార్యాలయాల్లో ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. వీరికి జనవరి 31వ తేదీలోపు పారదర్శకంగా అర్హులైన పేదలందరికీ ఇండ్లు అందిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టిస్తానని ఆశ చూపి మొండి గోడలతో వాళ్లను నిలువునా ముంచిందని, అలాంటి బాధితులు బాధపడొద్దని, అలాంటి 1.5 లక్షల ఇండ్లను పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

జనవరి 26 నుంచి రైతు భరోసా ఇస్తాం

దేశంలోనే ఎక్కడా లేని విధంగా 25 లక్షల 65 వేల మంది రైతులకు రూ.22 వేల కోట్ల 2లక్షల లోపు రుణమాఫీ చేశామని, జనవరి 26 నుంచి రైతు భరోసా కింద రూ.12 వేలు అందిస్తామని మంత్రి పొంగులేటి అన్నారు. అలాగే దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా భూమిలేని పేద వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు అందిస్తామన్నారు. వరి పండించే రైతులకు భరోసా కల్పించే విషయంలో సన్న వడ్లకు రూ.500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో కేవలం 15 నుంచి 18 వేల రేషన్ కార్డులు మంజూరు చేసిందని, అది కూడా బై ఎలక్షన్ ఉన్న నియోజకవర్గంలో ఇచ్చిందన్నారు. జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, యశస్వినిరెడ్డి, గండ్ర సత్యనారాయణ, దొంతి మాధవరెడ్డి, కేఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, సత్యశారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అధికారులు పాల్గొన్నారు.

యాసంగి సాగుకు లక్నవరం నీటి విడుదల

గోవిందరావుపేట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్నవరం కింద యాసంగి వరిపంట సాగుకోసం నీటిపారుదలశాఖ అధికారులు సోమవారం తూము ద్వారా నీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ లైబందీ తీర్మానం ప్రకారం నర్సింహులకాల్వ కింద 3050ఎకరాలు, శ్రీరాంపతికాల్వ కింద 1100ఎకరాల్లో వరిపంట సాగు జరుగుతుందని, రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. ఎవరైనా మోటార్లతో అక్రమసాగుకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

వినతులను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకపోడ్ నేతలు

ములుగు కలెక్టరేట్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి వినతులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ దివాకర సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణిలో ఆయన ప్రజల నుంచి 49 వినతులను స్వీకరించారు. వినతులను పెండింగ్‌లో పెట్టొద్దని, సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీహెచ్. మహేందర్‌జీ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, సీపీవో ప్రకాష్, డీసీఎస్‌వో షాఫైజల్‌హుస్సేని, డీఎండీసీఎస్‌వో రాంపతి, డీసీవో సర్దార్‌సింగ్, ఎల్డీఎం జయప్రకాశ్, డీడబ్ల్యూవో శిరీష, విద్యుత్ శాఖ డీఈ నాగేశ్వర్‌రావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరలో ఆదివాసీ నాయకపోడ్ ఆరాధ్యదైవం లక్ష్మీదేవర్లకు విడిది సత్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదివాసీ నాయకపోడ్ జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

జాబ్‌మేళా ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

గోవిందరావుపేట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చల్వాయి పీఎస్ఆర్ గార్డెన్‌లో మంగళవారం జరిగే మెగా జాబ్‌మేళా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ టీఎస్.దివాకర సోమవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 50ప్రైవేట్ కంపెనీలో జాబ్‌మేళాలలో పాల్గొననున్నాయని, ఇందులో ఎంపికైన నిరుద్యోగ యువతీ,యువకులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు. జాబ్‌మేళాకు జిల్లాలోని నిరుద్యోగ యువత హాజరుకావాలని ఆయన సూచించారు. ఆయనవెంట అదనపు కలెక్టర్ ఎ.సంపత్‌రావు, డీపీఎం సతీష్, ఏపీఎం డి.నాగేశ్వర్‌రావు ఉన్నారు.

గ్రామ పంచాయతీ స్థలాన్ని అప్పగించాలి

ములుగు, జనవరి 6(ఆంధ్రజ్యోతి): గతంలో దురాక్రమణకు గురైన మల్లంపల్లి గ్రామపంచాయతీకి చెందిన 16 గుంటల భూమిని అప్పగించాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ మహేందర్‌జీ కి వినతిపత్రం సమర్పించారు. పంచాయతీ కార్యాలయానికి 2ఎకరాల స్థలం ఉందని, 16గుంటల భూమిని కొందరు ఆక్రమించంకోగా కోర్టులో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. 2011లో వరంగల్ సీనియర్ సివిల్ కోర్టు ఆక్రమణకు గురైన స్థలం పంచాయతీదేనని ధృవీకరిస్తూ తీర్పునిచ్చిందన్నారు. అయితే ఆ స్థలాన్ని ఇప్పటివరకు జీపీకి అప్పగించలేదన్నారు. మల్లంపల్లి మండలంగా ఏర్పాటైన నేపథ్యంలో విలువైన 16గుంటల స్థలాన్ని పంచాయతీకి అప్పగించాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో శ్రీనివాస్, రాజిరెడ్డి, చోటేమియా, కుమారస్వామి, రాజేందర్, మహేందర్, రాజుయాదవ్, సంతోష్ తదితరులున్నారు.

బీసీలు ఎన్నికలకు సిద్ధం కావాలి

ములుగు, జనవరి 6(ఆంధ్రజ్యోతి): బీసీ కుల గణన ఆధారంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీలు సన్నద్ధం కావాలని కాంగ్రెస్ పార్టీ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవియాదవ్ అన్నారు. ములుగులో సోమవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని, స్థానిక సంస్థల ఎన్నికలల్లో ఎక్కువ సీట్లు కేటాయిస్తారని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, కాంగ్రెస్ ములుగు మండల అధ్యక్షుడు ఎమ్డీ.చాంద్‌పాషా, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మర్రి రాజుయాదవ్, యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఇస్సార్‌ఖాన్, నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, నల్లెల భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపూర్ తహసీల్దార్‌గా గిరిబాబు

వెంకటాపూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): వెంకటాపూర్ తహసీల్దార్‌గా గిరిబాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల వెంకటాపూర్ తహసీల్దార్‌గా ఉన్న సదానందం పదవీ విరమణ పొందగా ఆయన స్థానంలో గిరిబాబును ప్రభుత్వం తహసీల్దార్‌గా నియమించింది.

కిషన్‌కు పండుగ సాయన్న అవార్డు



అవార్డు అందుకుంటున్న కిషన్

ములుగు కలెక్టరేట్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో పండుగ సాయన్న స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ములుగుకు చెందిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు అచ్చునూరి కిషన్ పండుగ సాయన్న రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా స్మారక ట్రస్టు ఫౌండర్, హైదరా బాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి డాక్టర్ శివ కిషన్ ను శాలువాతో సన్మానించి రాష్ట్రస్థాయి సేవా పురస్కార్ అవార్డును అందజేశారు.

టీఎస్ పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

మంగపేట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్సీ భవనం ఆవరణంలో టీఎస్ పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులు సోమవారం ఆవిష్కరించారు. ఎంఈవో పొదెం మేనక చేతుల మీదుగా ఈ ఈ కార్యక్రమం జరిగింది. సంఘం మండల అధ్యక్షుడు చందా భద్రయ్య, రాష్ట్ర బాధ్యులు కాసర్ల రమేష్, పొదెం కేశవరావు, అర్క నర్సింగరావు, మాతంగి మధు, జిల్లా బాధ్యులు పెట్రం సుధాకర్‌రావు, వేణుమాదవరెడ్డి, మండల బాధ్యులు చేరాల రాజేశ్వర్‌రావు, మాధురిదేవి, క్రాంతి, సీనియర్ నాయకులు చింతా లక్ష్మీనారాయణ, నాగేందర్, వెంకటేశ్వర్‌రెడ్డి, జె. వెంకటేశ్వర్లు, ప్రవీణ్, అనంతరావు, రాజు, ప్రవీణా, సునీత, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు రక్షించాలని వినతి

మంగపేట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వ భూములను రక్షించాలని ఆదివాసీ జేఏసీ నాయకులు పోలెబోయిన ఆదినారాయణ, తోలెం నర్సింహరావు ఆధ్వర్యంలో తహసీల్దార్ రవీందర్‌కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. మండ లంలోని చెరువులు, కుంటలు, వాగులు, ఒర్రెలు శిఖం భూములు మొత్తం అన్యా క్రాంతమయ్యాయని తెలిపారు. అన్నెబోయిన సమ్మ య్య, తాటి నాగరాజు, జబ్బ నరేష్, కోరం సంతోష్, పూనెం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఎన్పీడీసీఎల్ ఉద్యోగి మృతి



నర్సయ్య (ఫైల్)

మేడారం, జనవరి 6(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో ఎన్పీడీసీఎల్ ఉద్యోగి మృతి చెందాడు. తాడ్వాయి మండల కేంద్రంలో ఉంటూ ఏటూరునాగారం సబ్ స్టేషన్‌లో సీనియర్ లైన్ ఇన్స్‌పెక్టర్ గణపాక నర్సయ్య(62)గా విధులు నిర్వరిస్తున్నారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడతుఉన్న ఆయన సోమవారం ఉదయం మృతి చెందారు.

పీఏసీఎస్ సీఈవో మృతి



రంగారావు (ఫైల్)

ఏటూరునాగారం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో పీఏసీఎస్ సీఈవో దుర్గం రంగారావు(52) సోమవారం తెల్లావారుజామున మృతి చెందారు. మృతదేహాన్ని తెలంగాణ రాష్ట్ర నేతకాని రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు, కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు, పీఏసీఎస్ సిబ్బంది సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మృతుడికి భార్య సమ్మక్క, కుమారుడు హేమంత్, కుమార్తె మాలతి ఉన్నారు.

మోడల్ స్కూల్స్‌లో ప్రవేశాలు

వెంకటాపూర్, జనవంరి 6, (ఆంధ్రజ్యోతి): మోడల్ స్కూల్ నోటిఫికేషన్ వెలువడింది. ఫిబ్రవరి 28 వరకు ఆన్‌లైన్‌లో దరకా స్తులు స్వీకరించినున్నట్లు వెంకటాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మందపెల్లి కృష్ణ తెలిపారు. ఏప్రిల్ 13న ఉదయం 10 గంటల నుంచి మధ్యహ్నాం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, ఆలాగే మధ్యహ్నాం 2 గంటల నుంచి 4గంటల వరకు 7,8,9,10వ తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. పరీక్షా ఫీజు ఓసీలకు రూ.200, బీసీ, ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ. 125 చెల్లించాలన్నారు.

కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ కన్నెర్ర



వెంకటాపురంలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

వెంకటాపురం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): రైతు భరోసా పథకం అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేసిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు మండల కేంద్రంలో సోమవారం నిరసనకు దిగారు. ఆర్అండ్‌బీ అతిథి గృహం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంపా రాంబాబు మాట్లాడుతూ రైతుభరోసా రూ. 15వేలు ఇవ్వకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. రూ.12వేలు మాత్రమే ఇస్తామనడం అన్యాయమని దుయ్యబట్టారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నిటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ, జాగర శాంతమూర్తి, నెహ్రూ, నారాయణమ్మ, జానకమ్మ, పూజారి ఆదిలక్ష్మి, శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

● చిట్యాల (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ కాంతి కుమార్‌రెడ్డి మాట్లాడారు. రైతు భరోసా రూ.15వేలు అందించాలని, రూ.2 లక్షలు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలు అమలు అయ్యేంతవరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మడికొండ రవీందర్‌రావు, ఏరుకొండ రాజేందర్, టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీదర్, నాయకులు పిట్ట సురేష్‌బాబు, కాట్రేవుల కుమార్, ఐలయ్య, ఏలేటి రాజు, రమణాచారి, పెరుమాండ్ల రవీందర్, శ్రీదేవీ, సరోజన, నాగరాజు, వీరస్వామి, సదయ్య, రాజమల్లు, చందు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

● భూపాలపల్లి కలెక్టరేట్ (ఆంధ్రజ్యోతి): రైతులకు ఇచ్చిన ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ నేతలు ధర్నాకు దిగారు. వారిని పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి మాట్లాడుతూ ఎన్నికల్లో మోసపూరిత హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతులకు ఎకరాకు రూ. 15వేలు ఇస్తామని చెప్పి రూ.12వేలు ఇస్తామనడం మోసం చేయడమే అని విమర్శించారు. రైతుభరోసా కింద రూ. 15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సన్నాలతో పాటు దొడ్డురకం ధాన్యానికి కూడా రూ. 500 బోనస్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రెడ్డి, రాజిరెడ్డి, మేకల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

● మొగుళ్లపలి (ఆంధ్రజ్యోతి): ఏడాదికి రూ.15వేల రైతుభరోసా అమలు చేస్తామని పేర్కొన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు సోమవారం మండలకేంద్రంలో బస్టాండ్ సెంటర్‌లో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బలుగూరి తిరుపతిరావు, నాయుకలు జోరిక సదయ్య, కొడాలి రమేష్, దానబోయిన రాములు, నరహరి వెంకటరెడ్డి, నైనకంటి ప్రభాకర్‌రెడ్డి, గడ్డం రాజు, ఆరెల్లి రమేష్, చెక్క శ్రీధర్, గడ్డం రమేష్, వేశాల రాజు, ముదుపు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నకాళేశ్వరం పనులు అడ్డుకున్న రైతులు

మహదేవపూర్ రూరల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): చిన్నకాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మందరచెరువు నుంచి ఎన్కపల్లి వరకు ఏర్పాటు చేసే మెయిన్ కెనాల్ పనులను ఎల్కే శ్వరం గ్రామస్తులు సోమవారం మరోమారు అడ్డుకున్నారు. కొన్నే ళ్లుగా సాగుచేసుకుంటున్న భూములకు పరిహారం ఇవ్వ కుండా కెనాల్ పనులు ఎలా ప్రారంభిస్తారని పలువురు జేసీబీ, ఇతర యంత్రాలను అడ్డుకుని నిరసనకు దిగారు. వారం రోజుల వ్యవధిలో పలుమార్లు గ్రామస్థులు పనులు అడ్డుకున్నారు. ఈ పనులపై తహశీల్దార్, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని గ్రామస్థులు అంటున్నారు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఇప్పటికే ఈభూములకు పరిహారం అందించామని, మళ్లీ ఇవ్వబోమని తెగేసి చెబుతున్నారని తెలిపారు. పనులను అడ్డుకుంటే పోలీసు బందోబస్తు మధ్య చేపడతామని దురుసుగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పాత పహణీలతో పాటు ప్రస్తుతం ఉన్న ధరణిలోనూ భూమి తమ పేరున ఉందని.. అయినప్పటికీ పరిహారం అందించకుండానే పను లు ప్రారంభించడం దారుణమని అంటున్నారు. ఈవిషయమై డిప్యూటీ తహసీల్దార్ కృష్ణను వివరణ కోరగా ప్రాజెక్టుకు శంకు స్థాపన జరిగినప్పుడు అది పోరంబోకు భూమి అని, అప్పటికి అది సాగులో లేదని తెలిపారు. 14 ఏళ్ల క్రితం సాగులో ఉన్న ప్రతి గజం భూమికి పరిహారం ఇచ్చినట్లు తెలిపారు. అయితే ఈ పుష్కరకాలంలో ఆ భూమిని ఇప్పుడు సాగులోకి తీసుకొచ్చి తమకు పరిహారం ఇవ్వాలని కొంత మంది డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఆ భూములకు గతంలో ఉన్న రెవెన్యూ అధికారులు ఇప్పుడు పరిహారం కోసం పనులను అడ్డుకుంటున్న వారి పేర్ల మీద రికార్డుల్లో పేర్లను నమోదు చేయడం, ధరణిలో పలువురికి పట్టా బుక్కులు రావడంతో పరిహారం సమస్య జటిలంగా మారింది. స్వయంగా రెవెన్యూ అధికారులే తమ భూములుగా పట్టా బుక్కులు జారీ చేయడం, ఇది ప్రభుత్వ భూమే అంటూ ఇప్పు డున్న అధికారులు పరిహారం ఇచ్చేందుకు వెనుకాడటం ఏమటని గ్రామస్థులు మండిపడుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ముగిసిన ట్రస్మా క్రీడోత్సవ్

కాటారం, జనవరి 6(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఆదర్శ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో తెలంగాణ రాష్ట్ర గుర్తింపుపొందిన పాఠశాలల యాజమాన్యాల అసోసియేషన్ (ట్రస్మా)ఏరియా కమిటీ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా సాగిన క్రీడోత్సవ్-2025 సోమవారం ముగిసింది. కబడ్డీ, ఖో-ఖో క్రీడాంశాల్లో 19 పాఠశాలలకు చెందిన 110 జట్లు సబ్‌జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో తలపడ్డాయి. సోమవారం ఫైనల్ మ్యాచులు రసవత్తరంగా సాగాయి. రాత్రి విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విజేత జట్లకు బహుమతుల ప్రదానం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా మంగళవారం జరుగుతుందని ట్రస్మా ఏరియా కమిటీ అధ్యక్షుడు శ్రీశైలం తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

ఏటూరునాగారం రూరల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): హైద రాబాద్‌కు వలస వెళ్లి ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిమిత్తం స్వగ్రామానికి వచ్చిన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి మండలంలో చోటుచేసుకుంది. కన్నాయిగూడెం మండల కేంద్రానికి చెందిన కుంచర్ల పోత రాజు(42) కుటుంబంతో కలిసి హైదరాబాద్‌కు వలస వెళ్లాడు. ఈక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం సర్వే నిమిత్తం రెండురోజుల క్రితం తన స్వగ్రామమైన కన్నాయిగూడానికి చేరుకున్నాడు. సర్వే ముగియడంతో ఆది వారం ఉదయం ఏటూరునాగారం మండలంలోని కొండా యిలో బంధువుల ఇంటికి వెళ్లాడు. అక్కడ పనులు ముగిం చుకుని హైదరాబాద్‌కు తిరిగి వెళ్లేందుకు బంధువుల ఇంటి నుంచి మండలంలోని చిన్నబోయినపల్లికి చేరుకున్నాడు. ఈక్ర మంలో చిన్నబోయినపల్లి వద్ద బస్సు కోసం వేచిచూస్తున్న పోతరాజును ఓ గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో అక్కడికక్కడే మృతిచెందాడు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్‌బాబు



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి

మహదేవపూర్ రూరల్, జనవరి 6(ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ నాయకులు ఎరవెల్లి విలాస్‌రావు పేరిట రూపొందించిన క్యాలెండరును ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఆయన సోదరుడు శ్రీనుబాబు చేతుల మీదుగా హైదరబాద్‌లోని ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

108 వాహనాన్ని ప్రారంభించనున్న మంత్రి

మల్హర్ (ఆంధ్రజ్యోతి): మండలానికి నూతనంగా వచ్చిన 108 వాహనాన్ని కొయ్యూర్‌లో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మంగళవారం ప్రారంభించనున్నారు. అలాగే మండల పర్యటనలో భాగంగా మంత్రి రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డి సోదరి కుటుంబాన్ని పరామర్శించనున్నారు.

'ఆపరేషన్ స్మైల్'ను విజయవంతం చేయాలి : ఎస్పీ

భూపాలపల్లి కలెక్టరేట్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. ఈనెల 31 వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్-11కు సంబంధించిన పోస్టర్‌ను ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. బాలలతో వెట్టిచాకిరీ చేయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బాల కార్మికులు కనిపిస్తే పోలీసులకు సమా చారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనల కిషన్, ఇన్‌చార్జి డీఈవో లక్ష్మణ్, డీపీసీవో వెంకటస్వామ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలి

ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీసులు ప్రాధాన్యమివ్వాలని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దివస్‌లో ఆయన ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు అందుకున్నారు. ఈ సందర్భంగా వాటిపూ ఆయా పోలీస్‌స్టేషన్ల అధికారులతో మాట్లాడారు. పోలీసు అధికారులు చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు.

శాశ్వత నిర్మాణం చేపట్టడంపై తహసీల్దార్ ఆగ్రహం

వాజేడు, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి సమీపంలోని ప్రభుత్వ భూమిలో గత కొంతకాలంగా గుడిసెవాసులు గుడిసెలు వేసుకుని ఇళ్ల స్థలాల కోసం సీపీఎంపార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నారు. ఈక్రమంలో సోమవారం గుడిసెల పోరాట కేంద్రం వద్ద శాశ్వత నిర్మాణం చేపట్టేందుకు గుడిసెవాసులు ప్రయత్నించారు. ఈ క్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ కుమారస్వామి అక్కడికి చేరుకుని నిర్మాణాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. గుడిసె వాసులకు, రెవెన్యూ సిబ్బందికి కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. ప్రభుత్వ భూమిలో అనుమతి లేకుండా ఇళ్లు నిర్మించకూడదని తహసీల్దార్ శ్రీనివాస్ గుడిసె వాసులకు తేల్చి చెప్పారు. ఈక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, గుడిసెవాసులు తహసీల్దార్‌తో వాగ్వాదం పెట్టుకున్నారు. పేదలు ఇళ్లు నిర్మించుకుంటే కూల్చివేస్తారా అంటూ అధికారుల తీరుపై అసహనం వ్యక్తంచేశారు. దీనిపై అధికారులు మరోలా స్పందించారు. సీపీఎం సమావేశం కోసం అక్కడ శాశ్వత నిర్మాణం చేపట్టేందుకు పూనుకోవడంతో విషయం తెలిసి అడ్డుకున్నామని రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు.

కొమురంభీం నేషనల్ అవార్డు అందుకున్న సుధాకర్

గోవిందరావుపేట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఇటీవల జరిగిన బహుజన సాహి త్య అకాడమీకాన్ఫరెన్స్‌లో మండలానికి చెందిన దబ్బ సుధా కర్ కొమురంభీం నేషనల్ అవార్డు అందుకున్నారు. బీఎస్‌పీ జాతీయ అధ్యక్షుడు, అవా ర్డు సెలక్షన్ నేషనల్ కమిటీ చైర్మన్ నల్లా రాధాకృష్ణ ఈ అవార్డును అంద జేశారు.

అంబేద్కర్ సేవారత్న అవార్డు అందుకున్న రవి వర్మ

మొగుళ్లపల్లి (ఆంధ్రజ్యోతి): బహుజన సాహిత్య అకాడమీ 8వ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్ హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సదస్సులో మొగుళ్లపల్లి వెలుగు మండల సమాఖ్య ఏపీఎంగా పని చేస్తున్న అంబాల రవివర్మ అంబేద్కర్ సేవారత్న అవార్డును అందుకున్నారు. బహుజన సాహిత్య అకాడమి జాతీయ, రాష్ట్ర అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ, సభ్యులు తాటిపల్లి ఈశ్వరయ్య, గౌతమ్, బాలయోగి చేతులమీదుగా అవార్డు అందజేశారు.

వినతులపై సత్వరమే స్పందించాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి కలెక్టరేట్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రజల నుంచి వచ్చే వినతులపై సత్వరమే స్పందించాలని అకా రులను కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా వాణిలో ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. వాటిపై అధికారులతో మాట్లా డుతూ ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తునూ పరిశీలించి, సమస్యలను సత్వరంగా పరిష్కరిం చాలన్నారు. ప్రజావాణిలో 36 వినతులు రాగా వాటిని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్‌కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీవో మంగిలాల్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు హమాలీల వినతి

కలెక్టర్ రాహుల్ శర్మకు హమాలీలు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. కూలి రేట్ల పెంపునకు సంబంధించిన జీవోను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రేట్లు పెంచుతున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం 12 నెలలుగా జీవో విడుదల చుయకపోవడం వల్ల తాము సమ్మె చేయాల్సి వస్తోందని తెలిపారు.

వైభవంగా మల్లన్న జాతర



మద్రిపల్లిలో పెద్దపట్నం వద్ద భక్తులు

కాటారం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రతాపగిరి గ్రామ పంచాయితీ పరిధిలోని మద్రిపల్లిలో, నస్తూరుపల్లి జీపీ పరిధిలో మల్లన్న దేవుడి బోనాల జాతర సోమవారం వైభవంగా ముగిసింది. మల్లన్న దేవుని ఆలయం ఎదుట ఒగ్గు కళాకారులు పెద్ద పట్నాలు వేశారు. అనంతరం శివసత్తులు, లక్ష్మీ దేవరలు డోలు వాయిద్యాలు, డప్పుచప్పుళ్ల మధ్య పూనకాలతో పట్నాలు తొక్కే కార్యక్రమం సాగింది. పలువురు మహిళలు ఆలయాల వద్ద నైవేద్యంతో కూడిన బోనాలను వండి సాయంత్రం ఆలయ ప్రదక్షిణ చేసి మల్లన్నకు సమర్పించారు. బోనాల జాతరలకు మాజీ సర్పంచులు వెంకటేశ్వర్‌రావు, లక్ష్మి, అశోక్, రాజమౌళి, మాజీ ఎంపీటీసీ రవీందర్ రావు, కాటారం మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివా సత్‌తో పాటు పలు పార్టీల నాయ కులు, పలు గ్రామాలకు చెందిన భక్తులు హాజరై తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఎస్సై అభినవ్ ఆధ్వర్యంలో పోలీసులు బందో బస్తు నిర్వహించారు.

రుద్రారంలో యువకుడి ఆత్మహత్య



సాయి కుమార్ (ఫైల్)

మల్హర్, జనవరి 6(ఆంధ్రజ్యోతి) : పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది. కొయ్యూర్ ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన కంబాల సాయి కుమార్(23) గ్రామంలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేసేవాడు. ఇటీవల గ్రామంలో పని సక్రమంగా దొరక్క పోవడంతో మన స్తాపం చెందాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసయ్యాడు. సోమవారం ఉదయం గ్రామంలో పురుగుల మందు తాగాడు. దీంతో అతడిని భూపాలపల్లిలోని వంద పడకల ఆస్పత్రికి తరలించారు. అప్పటికే సాయి కుమార్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తండ్రి రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉరి వేసుకుని వివాహిత బలవన్మరణం

మొగుళ్లపల్లి, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): అనారోగ్య కారణాల వల్ల ఓ వివాహిత ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని రంగాపురం గ్రామంలో ఆదివారం రాత్రి జరిగింది. స్థానిక ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని ఆకుతోట దినేష్‌కు హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం పంగిడిపల్లి గ్రామానికి చెందిన పుల్ల నర్సయ్య కుమార్తె కళ్యాణి(36)తో నెలరోజుల క్రితం వివాహం జరిగింది. కాగా, కళ్యాణి వివాహం జరిగినప్పటి నుంచి అనారోగ్య సమస్యలతోపాటు ఇతర సమస్యలు తలెత్తడంతో జీవితంపై విరక్తిచెంది ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సోమవారం మృతురాలి తండ్రి నర్సయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వివరించారు. కాగా, దినేష్ హనుమకొండలోని ఓ కారు వాషింగ్ సెంటర్‌లో పనిచేస్తున్నాడు.

డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

కాటారం, జనవరి 6(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కాటారం జడ్పీహెచ్ఎస్ ఆవరణలో డెమొక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీ ఎఫ్) క్యాలెండర్లు, డైరీలను సోమవారం ఎంఈవో శ్రీదేవి, సంఘం రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ లక్ష్మణ్‌నాయక్, మండల అధ్యక్షుడు రాజేశం, నాయకులు హట్కర్ సమ్మయ్య, రాజయ్య, రాజయ్య, రాజునాయక్, నాగరాజు, భోజ్యానాయక్, విజయలక్ష్మి, కవిత, రజిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

కాకతీయఖని, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): రోడ్ స్వీపింగ్ అండ్ క్లీనింగ్ కాంట్రాక్టును ఇప్పించడం పట్ల ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చూపిన కృషికి తాము కృతజ్ఞులమై ఉంటామని కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ ఇన్‌చార్జి కోల నాగేంద్రబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన సింగరేణి దినోత్సవం సందర్భంగా ఓసీ -3 నుంచి ఏరియా హాస్పిటల్ రోడ్డు వరకు స్వీపింగ్ కాంట్రాక్టు ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరగా ఆయన సానుకూలంగా స్పందించి టెండరు ఇప్పించారని తెలిపారు.

పలిమెలకు చిన్న కాళేశ్వరం నీరందించండి

మహదేవపూర్ రూరల్, జనవరి 6(ఆంధ్రజ్యోతి) : చిన్నకాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పలిమెల మండలానికి సాగునీటిని అందించాలని బీఆర్ఎస్ అధ్యక్షుడు జవ్వాజీ తిరుపతి కలెక్టర్ రాహుల్ శర్మ, కాటారం సబ్‌కలెక్టర్ మయాంక్ సింగ్‌కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన నాటికి మహదేవపూర్ మండలంలో పలిమెల అంతర్భాగమని తెలిపారు. పూర్తి అటవీ మండలమైన పలిమెలకు సాగునీటిని అందించాలని కోరారు. ఒక టీఎంసీ కెపాసిటీతో నీటిని నిల్వచేసే విధంగా పెద్దవాగులపై రిజర్వాయర్ ఏర్పాటు చేసి మండల రైతులకు నీరందించాలని అన్నారు. ఆయన వెంట నాయకులు మడె సత్యనారాయణ,ఆలం సత్యనారాయణ, అనపర్తి కిష్టస్వామి, టింగ రాకేష్, మట్టి కామేష్ ఎట్టి వినోద్, పులిసే భిక్షమయ్య ఉన్నారు.

సమగ్రశిక్షా ఉద్యోగుల వినూత్న నిరసన

ములుగు, జనవరి 6(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో సమగ్రశిక్షా ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు సోమవారానికి 28వ రోజుకు చేరాయి. దీక్షా శిబిరంలో సకినాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు చల్ల భాస్కర్‌రెడ్డి, సోమిడి కర్నాకర్, జీవనప్రియ, పాడ్య కుమార్, ఎమ్డీ.ఫిరోజ్, విష్ణు, చిరంజీవి, రాజేశ్వరి, దేవి, లలిత, ప్రమీల, అర్చన తదితరలుఉ పాల్గొన్నారు.

పిచ్చి కుక్కల స్వైర విహారం

13 మందికి కాటు వేయడంతో గాయాలు

మహదేవపూర్ రూరల్, జనవరి 6(ఆంధ్రజ్యోతి) : భూపాలపల్లి జిల్లాలోని పలిమెల, మహదేవపూర్ మండలాల్లో పిచ్చికుక్కలు సోమవారం స్వైరవిహారం చేశాయి. 13 మందిని కరిచి గాయపర్చాయి. పలిమెల మండల కేంద్రానికి చెందిన గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం, సాయంత్రం సమయాల్లో గ్రామానికి చెందిన పలువురిపై ఒకే పిచ్చి కుక్క దాడిచేసింది. దీంతో ఎనిమిది మంది గాయపడ్డారు. అందులో ముగ్గురు పాఠశాల విద్యార్థులున్నారు. పలిమెల మండలంలోని మరో రెండు గ్రామాలకు చెందిన ముగ్గురిపై పిచ్చికుక్కలు దాడిచేశాయి. మహదేవపూర్ మండలంలో ఎన్కపల్లి, సూరారం గ్రామాల పరిధిలో ఇద్దరు వ్యక్తులపై పిచ్చికుక్కలు దాడిచేసి గాయపర్చగా వీరంతా అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి పరుగులు పెట్టారు. ఎలిమెల మండల కేంద్రంలోనే కాకుండా లెంకలగడ్డ, పంకెన గ్రామాల్లోనూ ఇటీవల పిచ్చికుక్కల దాడిలో పలువురు గాయపడ్డారు.

ఉప్పేడు గొల్లగూడెంలో 20 గొర్రెల మృతి

వెంకటాపురం (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా వెంకటపురం మండలంలోని ఉప్పేడు గొల్లగూడెం గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి పాకలో ఉన్న గొర్రెలపై కుక్కలు దాడి చేశారు. దీంతో 20గొర్రెలు మృతిచెందాయి. గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామంలోని నన్నెబోయిన తిరుపతికి చెందిన గొర్రెల మందను ఆదివారం రాత్రి పాకలో తోలి కట్టేశాడు. అర్ధరాత్రి సమయంలో ఐదు కుక్కలు పాకలోకి చొరబడి గొర్రెలపై దాడి చేశాయని, దీంతో 20గొర్రెలు తీవ్ర గాయాలపాలై మృతిచెందాయని అన్నారు.